
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
ఆదివారం 31 మార్చి 2024



రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:36 ఆదివారం
సహర్ | 4:49 సోమవారం





ఉపాధికి మరింత భరోసా

- దినసరి కూలీ రూ. 300కు పెంపు
- రేపటి నుంచి పకడ్బందీగా అమలుకు చర్యలు
- జిల్లా వ్యాప్తంగా 2.82 లక్షల మంది కూలీలకు ప్రయోజనం

జగిత్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వారికి ప్రభుత్వం ఇటీవల దినసరి కూలీ పెంచింది. పెంచిన కూలీని ఏప్రిల్ 1వ తేదీ నుంచి చెల్లించనున్నారు. ఈ ఏడాది మార్చి 31 వరకు రూ. 272 చెల్లిస్తుండగా ఇప్పుడు మరో రూ. 28 పెంచింది. దీంతో దినసరి కూలీ రూ. 300లకు చేరుతుంది. జిల్లా వ్యాప్తంగా లక్షల సంఖ్యలో జాబ్‌కార్డులు ఉన్నాయి. జాబ్ కార్డుల్లో కూలీల సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత పెంపుతో సుమారు రూ. 2.80 లక్షల మంది కూలీలకు ప్రయోజనం చేకూరనుంది.

● జిల్లాలో ఈజీఎస్ పరిస్థితి ...

జిల్లా వ్యాప్తంగా 8,521 శ్రమ శక్తి సంఘాలున్నాయి. జిల్లాలో 1,55,850 జాబ్ కార్డులు జారీ చేయగా, ఇందులో కూలీల సంఖ్య 2,82,748 మందిగా ఉంది. ప్రతీ యేటా సుమారు లక్ష కుటుంబాలకు ఈజీఎస్ ద్వారా పని కల్పిస్తున్నారు. ప్రతీ యేటా సుమారు రూ. 150 కోట్ల వ్యయాన్ని ఈజీఎస్ పనులకు వెచ్చిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో ఫాం ఫౌండ్, వార్మిక కాంపోస్ట్ పిట్, మ్యాజిక్ సోక్ ఫిట్స్, డ్రైయింగ్ ప్లాట్‌ఫాం, డంపింగ్ యా ర్డు, కిచెన్ షెడ్, స్కూల్ టాయిలెట్స్, శ్మశాన వాటికలు, సాయిల్డ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ కంపోస్ట్ షెడ్, హరితహారం మొక్కల పెంపకం, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర పనులను ఈజీఎస్ కింద నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 2024-25 సంవత్సరంలో 38,98,590 పని దినాల లక్ష్యాన్ని అధికారులు ఖరారు చేశారు.

● ఎండలో చేయడం కష్టం..

వేసవిలో కూలీలకు పనులు అధికంగా లభిస్తుంటాయి. కానీ ఎండలో పనులు చేయాలంటేనే కష్టంగా ఉంటుంది. వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత పనులు చేసేందుకు వస్తుంటారు. ఉదయమే పనులకు వెళ్తుంటారు. జిల్లాలో చాలా మంది పనులు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ప్రస్తుతం రూ. 272 చెల్లిస్తున్న పనుల కొలతల ప్రకారమే డబ్బులు చె ల్లిస్తున్నారు. దీని వలన ఒక్కో కూలీకి నిత్యం రూ. 180 వరకు మాత్రమే వస్తుంది. వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలకు రూ. 400 పురుషులకు రూ. 600 చెల్లిస్తున్నారు. దీనివల్ల చాలా మంది నిరాశతో ఉన్నా ఉదయ మే పనులకు వెళ్లి, తిరిగి వచ్చి ఇతర పనులకు వెళ్తున్నవారు చాలా మంది ఉన్నారు.

● ఎన్నికల సంఘం అనుమతితోనే...

ఏటా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం ముగిసిన వెంటనే ఏప్రిల్ ఒకటవ తేదీన కూలీ పెంచుతుంది. దానిలో భాగంగానే ఇప్పుడు కూడా పెంచింది. వారం రోజుల క్రితమే కూలీ పెంచుతున్నట్లు ప్రకటన వచ్చిం ది. కానీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎంత పెంచిందో తెలపలేదు. ఈ సారి పెంచుకోవచ్చని ఎన్నికల సంఘం సూచించడంతో రూ. 28 పెంచి ఇవ్వాలని నిర్ణయించింది. 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది అప్పుడు కేవలం రూ. 87.50 మాత్రమే చెల్లించేవారు. క్రమంగా పెంచుతూ ఉండడం వల్ల సుమారు 19 ఏళ్లకు రూ. 300 కు చేరింది.

● అరకొర సాకర్యాలతో....

వేసవిలో ఉపాధి హామీ పనులు చేయటం చాలా కష్టంగా ఉంటుంది. ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. పనులు జరిగే చోట షామియానాలు కూడా వేయడం లేదన్న ఆరోపణలున్నాయి. నిలువ నీడ లేక ఎండలోనే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. అలాగే తాగేందుకు నీళ్ల కూడా ఏర్పాటు చేయటం లేదన్న విమర్శలు సైతం ఉన్నాయి.. దెబ్బలు తగిలితే ప్రాథమిక చికిత్స చేయడానికి మందు లు కూడా అందుబాటులో ఉంచడం లేదు. దీని వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● నిరాశలో కూలీలు...

2022 సంవత్సరంలో ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు కేంద్రం రూ. 12కు పెంచింది. 2023లో రూ. 15 అదనంగా చెల్లించారు. ఇప్పుడు రూ. 28 పెంచగా రూ. 300 లకు చేరింది. అయినా కూలీలు నిరాశతో ఉ న్నారు. గతంలో ఫిబ్రవరి నుంచి జూన్ వరకు దినసరి కూలీతో పాటు వేసవి భత్యం చెల్లించేవారు. ఆ సమయంలో 15 నుంచి 30 శాతం వరకు అధికంగా అందేది. రెండేళ్లుగా నుంచి దీనిని తొలగించారు. పలుగు, పార భత్యాలు కూడా వారానికి ఒకసారి చెల్లించేవారు. దానిని కూడా ఆపివేశారు.

● రేపటి నుంచి అమలు..

ఉపాధి హామీలో అవకతవకలను అరికట్టేందుకు సర్కారు ప్రత్యేక చర్య లు తీసుకుంటుంది. పెంచిన కూలీని ఏప్రిల్ 1వ తేదీ నుంచి అందిం చడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పనులకు వచ్చిన వారి వివరాలను న మోదుకు ప్రత్యేకంగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎం ఎస్) అను యాప్‌ను రూపొందించింది. పనులు ప్రారంభానికి ముందు వారి ఫొటోను పని ప్రదేశంలోనే సెల్‌ఫోన్‌లో తీసి అందులో ఉయం 11 గంటల్లోపు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ముగిసిన తర్వాత మళ్లీ మరో సారి ఫొటో తీసి పొందుపరుచ నున్నారు. ఈ విధానంతో కూలీల హాజరు పక్కాగా ఉండడంతో పాటు, జరిగిన పనులు, వారికి వచ్చే వేతనం పక్క దారి పట్టకుండా ఉండేలా చర్యలు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సైతం వారు పొందు పరిచిన సమాచారాన్ని ఉన్నతాధికారు లకు చేరవేస్తు న్నారు. ఇందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించారు.

కూలీలందరికీ పనులు

- సంపత్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి



జిల్లాలో ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాము. పెరిగిన వేతనం రూ. 300 ఏప్రిల్ మాసం నుంచి అమల్లోకి రానుంది. జిల్లాలో ఉపాధి హామీని పకడ్బందీగా చేపడుతున్నాము. ఎవరైనా పని కావాలని అడిగితే వెంటనే వారికి జాబ్ కార్డులు జారీ చేస్తు న్నాము. పొరపాట్లు జరగకుండా ఎన్ఎంఎంఎస్ విధానాన్ని నిర్వ హిస్తున్నాము. కూలీలకు ఇబ్బం దులు లేకుండా చూస్తున్నాము.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

జగిత్యాల టౌన్, మార్చి 30 :రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి కోరారు. రాయికల్ మండలం రామాజీ పేట గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోల రాజు, కోల లింగారెడ్డి, ఎనుగంటి లచ్చన్న, రాంరెడ్డి, అరవింద్, సృజన్ రెడ్డి ఉన్నారు.

'మానసిక ప్రశాంతతతోనే రోగాలు దూరం'

జగిత్యాల టౌన్, మార్చి 30 : ఎన్ని సమస్యలు ఉన్నా ఒత్తిడికి గురికావద్దని, మానసిక ప్రశాతంతతోనే రోగాలు దూరమవుతాయని జగిత్యాల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో ఉన్న మాత శిశు ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ బైపోలార్ వ్యాధి అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బైపోలార్ వ్యాధి అవగాహన కరపత్రాలను సూపరింటెండెంట్ రాములు ఆవిష్కరించి మాట్లాడారు. బైపోలార్ అనేది ఒక తీవ్రమైన మానసిక వ్యాధి అన్నారు. మనిషిలో రెండు రకాల పరస్పర వ్యతిరేఖ లక్షణాలతో ఈ వ్యాధి దరి చేరుతుందన్నారు. అనంతరం వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైకలాజిస్ట్ విశాల్ రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఉన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి



అంజన్న దర్శనం కోసం క్యూలైన్లో నిల్చున్న భక్తులు

మల్యాల, మార్చి 30: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేలా దిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు ఆలయంలో అంజన్నను దర్శించుకున్న అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారికీ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొడిమ్యాల, మార్చి 30 : మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన అదరవేణి రవి దుబాయ్‌లో ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను శనివారం రాత్రి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు అక్బర్, మల్లయ్య, గంగరాజం, అంజయ్య, లచ్చిరెడ్డి, రంజిత్, సత్తయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

జగిత్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. శనివారం జగిత్యాలలో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి అర్వింద్ హాజరై మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ప్రధానిగా నరేంద్ర మోదీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కార్యకర్తలు, నాయకులు నిరంతరం కృషి చేయాలన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పరామర్శ

జగిత్యాల టౌన్, మార్చి 30 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది హన్మంతరావు శుక్రవారం మృతి చెందాడు. శనివారం సంజయ్ కుమార్‌ను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, ప్రముఖ వైద్యుడు శైలేందర్ రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం వీర బ్రహ్మేంద్ర స్వామి వారల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక వేదికపై వేద బ్రాహ్మణులు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించగా నిజామాబాద్ ఎంపీ అర్వింద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, బోగ శ్రావణి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పాల్గొని ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

బీర్‌పూర్, మార్చి 30: వ్యక్తిపై హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గౌతమ్ పవర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18న రాత్రి బీర్‌పూర్ గ్రామానికి చెందిన మటేటి చంద్రశేఖర్‌పై అదే గ్రామానికి చెందిన సలికె మురళి, సలికే శేఖర్ పాత పగలను దృష్టిలో పెట్టుకొని చంద్రశేఖర్‌పై కత్తితో దాడి చేశారు. ఈ మేరకు చంద్రశేఖర్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం ముద్దాయి మురళిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ స్థాయిలోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- అదాని, అంబానీల కోసమే బీజేపీ
- ఎన్నికల తరువాత బీఆర్ఎస్ కనుమరుగు
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

మెట్‌పల్లి, మార్చి, 30 : ప్రజాస్వామ్య ప్రక్రియ ఏర్పాటు కోసం రాష్ట్రంలో జరిగిన విధంగానే జాతీయ స్థాయిలో కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్‌లోని ప్లీనరీలో పాల్గొనడానికి వెళుతుండగా మెట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. రానున్న ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పరీక్ష లాంటిదని బీజేపీ మళ్లీ గెలిస్తే దేశానికి ముప్పు తప్పదన్నారు. దశాబ్ద కాలంగా కేంద్రంలో ఉన్న బీజేపీ ఎంపీ నిధులతో అంబానీ, అదానీలకు లక్షల కోట్లను దోచిపెట్టడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిందని, కానీ దేశానికి వెన్నుముఖలాంటి రైతులకు రుణమాఫీ చేయడానికి కనీసం లక్ష కోట్లు వెచ్చించడం లేదని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. ఉద్యమ పార్టీగా ఏర్పడిన బీఆర్ఎస్ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నీళ్లు, నిధులు నియామకాల పేరుతో రైతులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కేసీఆర్ దోపిడీ అంతా కళ్ల ముందున్న చరిత్ర అన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని, ఎన్నికల తరువాత పార్టీ కనుమరుగు అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జువ్వాడి కృష్ణారావు, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, శ్రీనివాస్‌రెడ్డి, షాకీర్, సంజీవ్‌రెడ్డి, అక్కపల్లి, సంతోష్‌రెడ్డి, జెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేంద్రంలో మూడో సారి అధికారం బీజేపీదే

పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్



ధర్మపురిలో ప్రచారంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్

ధర్మపురి, మార్చి 30: రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారం చేజిక్కించుకుంటుందని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ పాలన పట్ల ప్రజలకు సంపూర్ణ విశ్వాసం కలిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరికి జైలు పాలైందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు దొరకడం లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

తన గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికు డిలా కష్టపడి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగాల కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు, ధర్మపురి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్నం అంజయ్య, అసెంబ్లీ ప్రభారి కోమల ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ సత్యం, కోకన్వీనర్ లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు లవణ్, బీజే వైఎం పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ పాల్గొన్నారు.

టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో భేటీ

జగిత్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలకు వచ్చిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ప్ర ధాన కార్యదర్శి సత్యనారాయణతో శనివారం పలువురు టీజీవో సభ్యులు భేటీ అయ్యారు. పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సత్యనారాయణను పలువురు కలిసి సభ్యుల సంక్షేమం, సంఘం అభివృద్ధిపై చర్చించారు. ఈకార్యక్ర మంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు గంగుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్, నాయకులు కందుకూరి రవి బాబు, డాక్టర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

రాయికల్, మార్చి 30: రాయికల్ పట్టణంలో అక్రమ నిర్మాణాన్ని తక్షణం తొలగించాలని కోరుతూ పలు కుల సంఘాల సభ్యులు, హిందూ సంస్థల ప్రతినిధులు శనివారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని పోచమ్మ గుడి ఎదుట అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని నిలిపివేసి మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రం పంపించారు. అంతకుముందు ఆలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ పనులు త్వరలో ప్రారంభం

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్, మార్చి 30 : గత బీఆర్ఎస్ సర్కారు నిధులు కేటాయించి ఐదేళ్లు గడిచినా పనులు ప్రారంభించక రైతులను తీవ్ర వేదనకు గురిచేసిందని ప్రస్తుతం ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభిస్తామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని పోసానిపేటలో ఆత్మీయ సభ నిర్వహించి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల వరప్రదాయినిగా ఉన్న సూరమ్మ చెరువు పనులు పూర్తి చేయాలని అనేక రకాల నిరసనలు చేపట్టినా బీఆర్ఎస్ ప్రభుత్వంకు చీమ కుట్టినట్టయినా కాలేదని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో తనను ఓడించడానికి అప్పటి భారీ నీటిపారదల శాఖా మంత్రి హరీశ్‌రావు శిలాఫలకం వేసి కుడి, ఎడమ కాలువల పనులు ప్రారంభిస్తామని రైతులను నమ్మించి నయవంచనకు గురిచేసిందని ఆరోపించారు. పది సంవత్సరాల నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడారని, గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మీలో ఒకడిగా ఉండి నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, చెదలు సత్యనారాయణ, సత్యనారాయణ, ఎగ్యారపు శ్రీహరి, జలపతిరెడ్డి ఉన్నారు.



సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

జగిత్యాల : 90001 95562
మెట్‌పల్లి : 96034 91841
A.C.M : 99854 11274

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కిరాయికి ఇవ్వబడును

★ కరీంనగర్ పట్టణం గాంధీరోడ్‌లో డబుల్ బెడ్ రూం పోర్షన్, గర్ల్స్ స్టూడెంట్స్, లేదా వర్కింగ్ ఉమెన్స్‌కు అద్దెకు ఇవ్వబడును. నోట్: క్రిస్టియన్స్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 75691 82369, 73069 72666

AJK-185766

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near Gorrekunta, Pothurajpally, Warangal. Contact : Srikanth. 7013397258, 8328168015

AJW-159742

PLOTS FOR SALE

★ Kuda Layout Plots for Sale. Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, HNK. Contact : Srikanth. 7013397258, 8328168015

AJW-159741

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near Gorrekunta, Potharajupally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159731

PLOTS FOR SALE

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159730

CHANGE OF NAME

★ I, Geetla Ramakrishna (Oldname) S/o. Geetla Sanjeeva Reddy H.NO: 5-91, Vill: Kolanoor, Mdl: Odela, Dist: peddapalli, Ts have changed my name as Geetla Ramakrishna Reddy (New name) S/o Geetla Sanjeeva Reddy for all purposes

AJK-185805

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

నేడు మానసిక వైద్యుల రాష్ట్ర సదస్సు

సుభాష్‌నగర్, మార్చి 30: భారత మానసిక వైద్యుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 9వ రాష్ట్ర సదస్సును నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో ఆదివారం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ మానసిక వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ భాగ్యరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సాయికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక సమస్యలపై పరిశోధనల ఆవశ్యకత, మానసిక సమస్యలను ఎలా పసిగట్టాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శనివారం ప్రతిమ మల్టీప్లెక్స్‌లో సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ కెకె లక్ష్మన్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కిషన్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎన్‌డి సంజయ్‌కుమార్, కోశాధికారి డాక్టర్ పి సాయికృష్ణ, డాక్టర్ కె పవన్, డాక్టర్ బి పురుషోత్తం, డాక్టర్ జి ప్రీతి, డాక్టర్ ఎల్ వర్షి, డాక్టర్ ఎం పృథ్వీ, డాక్టర్ ఎన్ రవికుమార్ పాల్గొన్నారు.

బావిలో దూకిన వృద్ధురాలిని కాపాడిన దివ్యాంగుడు

శంకరపట్నం, మార్చి 30: శంకరపట్నం మండలం కొత్తగట్టులో బావిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వృద్ధురాలిని దివ్యాంగుడు కాపాడాడు. గ్రామానికి చెందిన గడ్డం మల్లమ్మ అనే వృద్ధురాలు వ్యవసాయ బావిలో దూకింది. ఆ సమీయంలో పని చేసుకుంటున్న బండారి రవీందర్ అనే దివ్యాంగుడు గమనించాడు. వెంటనే తను బావి వద్దకు చేరుకొని ధైర్యం చేసి బావిలోకి దూకి వృద్ధురాలిని నీటిపైకి తీసుకువచ్చాడు. సుమారు 20నిమిషాల పాటు మోటర్ బెల్ట్ పట్టుకొని వృద్ధురాలు నీటిలో మునిగిపోకుండా పట్టుకున్నాడు. గ్రామస్థుల సహాయంతో వృద్ధురాలిని తాళ్లతో బయటకి తీశారు. కుటుంబ సభ్యులను వివరణ కోరగా కొంతకాలంగా వృద్ధురాలి మానసిక స్థితి బాగా లేదని తెలిపారు. 108 సిబ్బంది వృద్ధురాలిని హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా రవీందర్‌ను గ్రామస్థులు అభినందించారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ఏప్రిల్ 5న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు
శ్రీరాములు 70 - మూసాపేట్
శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్
శివరంజని 70 - ఇస్నాపూర్
కృష్ణ సినిమా - ఆలియాబాద్
నర్తకి 70ఎంఎం - అల్వాల్
మహేశ్వరి 70 - మహేశ్వరం
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
వెంకటసాయి 70 - కీసర
సంపూర్ణ 70 - వనస్థలిపురం
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
వైజయంతి 70 ఎ/సి - నాచారం
ఆర్తి టాకీస్ - సంఘీనగర్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 4వ వారం



FAMILY ENTERTAINER నేడే చూడండి



ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.05AM
నెక్సస్ సత్య - కాచిగూడ 11.00AM
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.50AM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50AM
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30AM
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15AM
జీవీపీఎమ్ - మదీనగూడ 10.20AM
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.10PM
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



PVR గలేరియా - పంజాగుట్ట 10.35AM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30AM
INOX జీవీపీఎమ్ - మదీనగూడ 12.40PM
INOX నెక్సస్ సత్య - కాచిగూడ 11.15AM
ఏఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.30AM
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM
ONE MEDIA 7799090708

SUPER HIT నేడే చూడండి



నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.00,9.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 2.30,9.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 9.15PM
ఇంద్ర/నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.00PM
తాళ్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 2.15,9.15
స్వప్న 35ఎంఎం - కాచిగూడ 9.00PM

మలయాళం వర్షన్

టీవీ, సోషల్ మీడియా చానళ్లలో తప్పుడు ప్రచారం

» 10 సంస్థలకు నోటీసులు పంపా: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కొన్ని టీవీ చానళ్లతోపాటు, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ లీగల్ నోటీస్‌లు పంపించారు. ఇప్పటికే పలు చానళ్లకు లీగల్ నోటీస్‌లు పంపిన కేటీఆర్.. శనివారం మరో 10 సంస్థలకు లీగల్ నోటీస్‌లు పంపించారు. తనను, తన కుటుంబాన్ని బద్నాం చేయాలనే కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలు, కట్టు కథలు అల్లుతున్నాయని, అందుకే ఆయా మీడియా సంస్థలకు నోటీసులు పంపినట్లు కేటీఆర్ వెల్లడించారు. మీడియా ముసుగులో అవన్నీ కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలు తప్పు తెలుసుకుని వీడియోలు తీసివేసినట్లు తనకు సమాచారం అందించాయన్నారు. వారంలోగా మిగతా చానళ్లు కూడా తీసివేయాలని, లేదంటే వాటిపై చట్టప్రకారం ముందుకెళ్తామని శనివారం కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

» విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టును సీజ్ చేయాలి

» హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో జేఏసీ ఫిర్యాదు

హుస్నాబాద్, మార్చి 30: బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు విదేశాలకు పారిపోకుండా వారి పాస్‌పోర్టులు సీజ్ చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సచివాలయనిర్మాణం, వరంగల్ జైలు కూల్చివేత, గొర్ల పంపిణీ, దళిత బంధు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు, ధరణి పేరిట భూ కబ్జాలు తదితర అంశాలపై రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

ఏళ్లు గడిచినా గుర్తింపు లేదని..

» సీఎం నివాసం వద్ద కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

బంజారాహిల్స్, మార్చి 30, (ఆంధ్రజ్యోతి): పార్టీలో చేరి సంవత్సరాలు గడుస్తున్నా తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఓ కాంగ్రెస్ కార్యకర్త సీఎం నివాసం వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. వరంగల్ జిల్లా భూపాలపల్లికి చెందిన కృష్ణ సాగర్ నగరంలోని రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటూ వ్యాపారం చేస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తగానూ వ్యవహరిస్తున్నాడు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్దకు శనివారం కారులో వచ్చాడు. సీఎంను కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది వారించారు. దీంతో కృష్ణ సాగర్ తనతో తెచ్చుకున్న డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకుంటానంటూ బెదిరించాడు. అక్కడే ఉన్న పోలీసులు స్పందించి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కృష్ణసాగర్ మాట్లాడుతూ తాను సీఎం రేవంత్‌తోపాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినట్టు చెప్పాడు. పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

జూన్ 1 నుంచి ఇంటర్ కాలేజీల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరానికి (2024-25) సంబంధించిన అకడెమిక్ క్యాలండర్‌ను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. దీనిప్రకారం జూన్ 1 నుంచి కొత్త విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి. నవంబరు 18 నుంచి అర్ధ సంవత్సర పరీక్షలు, 2025 జనవరి 20 నుంచి ప్రీఫైనల్, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు ఉంటాయని బోర్డు తెలిపింది.

పోలీస్ టు పొలిటికల్

(మొదటి పేజీ తరువాయి)

మలుపు తిరిగింది. "సాధారణంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు, స్పెషల్ ఆపరేషన్ బృందాలు ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్‌లపై దృష్టిపెడతాయి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ పేరుతో ఈ బృందాలు తమకు వచ్చిన సమాచారం మేరకు ఏ నియోజకవర్గంలోనైనా పర్యటిస్తాయి. అనుమానితులను సోదా చేస్తాయి. వీరి వాహనాలను ఇతర తనిఖీ బృందాలు అడ్డగించవు" అని ఓ విశ్రాంత పోలీసు అధికారి వివరించారు. దీన్ని బట్టి రాధాకిషన్‌రావు తమకు ఉన్న అధికారాలను, వెసులుబాట్లను దుర్వినియోగం చేసి, డబ్బు తరలించి ఉంటారని దర్యాప్తు అధికారులు అంచనాకు వచ్చారు. ఎవరి కోసం డబ్బు తరలించారు? ఎవరికి అందజేశారు? అనే ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు విప్పితే.. రాజకీయ నాయకుల పాత్ర బయటకు వస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాధాకిషన్‌రావును కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని, విచారించేందుకు పంజాగుట్ట పోలీసులు సిద్ధమవుతున్నారు. ట్యాపింగ్‌తోపాటు.. నగదు తరలింపు వెనక ఉన్న రాజకీయ శక్తులెవరనేది రాధాకిషన్ విచారణలో తేలుతుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రాధాకిషన్‌ను ఏయే అంశాలపై ప్రశ్నించాలి? అనే దానిపై ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే ఓ ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు సమాచారం. "పోలీసు వాహనాల్లో డబ్బులు తరలించాలని ఆదేశించిన నాయ



కులెవరు? ఎన్నిసార్లు నగదును తరలించారు? ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేశారు? ఎవరికి అందజేశారు? ఆ నగదును ఎక్కడి నుంచి సర్దుబాటు చేశారు? ఈ కుట్రలో ఇంకా ఎవరెవరికి భాగస్వామ్యం ఉంది?" అనే ప్రశ్నలకు రాధాకిషన్ నుంచి సమాధానాలు రాబట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు తెరిస్తే.. గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అరెస్టయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. మనీలాండరింగ్ కోణం ఉండడంతో.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా రంగంలోకి దిగే సూచనలున్నాయి. కాగా, ఈ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుది తొలి అరెస్టు కాగా.. ఆయనను అదే రోజు సస్పెండ్ చేశారు. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న కూడా 48 గంటలకు మించి జైలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం వారిని సస్పెండ్ అయినట్లే..! అయితే.. సోమవారం అధికారికంగా సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడతాయని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చంచల్‌గూడ జైలుపై నిరంతర నిఘా..!

ఫోన్ ట్యాపింగ్ సంచలన కేసు కావడంతో.. నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంచల్‌గూడ జైలుపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ప్రస్తుతం భుజంగరావు, తిరుపతన్న పోలీసు కస్టడీలో ఉండగా.. ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు జైలులో ఉన్న విషయం తెలిసిందే..! దీంతో వారి బ్యారెక్‌లు, కదలికలు, ములాఖత్‌కు వస్తున్నవారిపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ఎస్ఐబీ నుంచి డీఎస్పీ స్థాయి నేతృత్వంలోని ఓ బృందం ఈ నిఘాను పర్యవేక్షిస్తోంది.

అదుపులో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు..?

ఈ కేసులో ఇప్పటి వరకు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఐ న్యూస్ ఎండీ శ్రవణ్‌రావు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే! వీరితోపాటు.. ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా పాత్రధారులేనని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ ఐదుగురిలో ఇద్దరు ఇప్పటికే విచారణకు హాజరయ్యారు. తాజాగా.. మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను అదుపులోకి తీసుకుని, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు తెలిసింది. వీరు గతంలో ఎస్ఐబీలో పనిచేశారా..? లేక టాస్క్‌ఫోర్స్‌లో రాధాకిషన్ టీమ్‌లో పనిచేశారా..? ఫోన్‌ట్యాపింగ్‌తో నేరుగా సంబంధం ఉందా? లేక రాధాకిషన్‌రావు ఆదేశాలతో వ్యాపారుల ప్రొఫైల్స్ తయారు చేసి, అక్రమ వసూళ్ల దందాకు పాల్పడ్డారా? అనే వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. భుజంగరావు, తిరుపతన్న కింద పనిచేసిన సిబ్బందిపైనా అధికారులు ఆరా తీస్తున్నారు.

కేకేకు బీఆర్ఎస్ ఏం అన్యాయం చేసింది?

» ఆయనకు రెండుసార్లు రాజ్యసభ.. కూతురికి మేయర్ పదవి ఇచ్చాం

» కష్టకాలంలో పార్టీని వీడడం దురదృష్టకరం

» కాంగ్రెస్ పాలనలో అందరికీ అన్యాయం

» ఆరు నెలల్లో అధికారం బీఆర్ఎస్‌దే: హరీశ్



గజ్వేల్, మార్చి 30: "బీఆర్ఎస్ కేశవరావు(కేకే)కు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశమిచ్చింది. ఆయన కూతురికి మేయర్ పదవి.. కొడుక్కి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చింది. పార్టీలో పెద్దమనిషిగా కేకేకు కేసీఆర్ ఎప్పుడూ గౌరవం ఇచ్చే వారు. కేసీఆర్ ఆయనకు ఏం అన్యాయం చేశారు? కష్టకాలంలో పార్టీని వదిలిపోవడం దురదృష్టకరం" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఓ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉండగా విడిచిపెట్టి వెళ్లిన వాళ్లను తర్వాత కాళ్లు మొక్కినా తీసుకోబోమని చెప్పారు. తమకు నష్టం చేసిన వారిని విడిచిపెట్టేది లేదని, లెక్కలు రాస్తున్నామని, తర్వాత వడ్డీతో సహా తీర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి బుడగలు అని, ఉద్దెర పథకాలు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. మళ్లా బోర్లు వేసే కాలం వచ్చిందని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, ఆరు నెలలు ఓపిక పడితే భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని, మళ్లీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గజ్వేల్ అభివృద్ధిని ఓర్వలేని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రఘునందన్ గురుంచి గ్రామాల్లో చర్చ పెట్టాలని హరీశ్‌రావు సూచించారు.

అందరికీ పనులు చేశా

తాను మంత్రిగా ఉన్నప్పుడు అందరికీ అన్ని పనులు చేశానని, సమయాభావం వల్ల కడుపు నిండా మాట్లాడలేకపోయానని, ఇక నుంచి నా ప్రాణం అడ్డం పెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటానని హరీశ్‌రావు అన్నారు. ఏప్రిల్ 2న పూర్తిస్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుకుందామని చెప్పారు.

కామారెడ్డి మునిసిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

» చైర్‌పర్సన్ పదవిని కోల్పోయిన జాహ్నవి

» వనపర్తిలో హైడ్రామా..

బీఆర్ఎస్‌కు 8 మంది రాజీనామా

కామారెడ్డి/మహబూబ్‌నగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కామారెడ్డి మునిసిపల్ కౌన్సిల్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మునిసిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి 10 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా మద్దతు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ.. కామారెడ్డి మున్సిపాలిటీని కోల్పోవాల్సి వచ్చింది. కామారెడ్డి మునిసిపల్ చైర్‌పర్సన్‌పై ఈనెల 11 న కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో అధికారులు శనివారం బలపరీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్‌లో మొత్తం 49 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యుల అవసరం ఉంది. అయితే, శనివారం జరిగిన బలపరీక్షకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్లు హాజరై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం నెగ్గిందని అధికారులు ప్రకటించారు. కాగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు తనపై అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు కాదని పేర్కొంటూ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఈనెల 12న తీర్పు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు వనపర్తి మునిసిపాలిటీలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి షాక్ తగిలింది. కౌన్సిలర్లు ఎవరూ పార్టీని వీడొద్దన్న ఉద్దేశంతో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో ఆయన రాజీనామా చేయించిన విషయం తెలిసిందే. అయితే, శనివారం 8 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. గత మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఐదుగురు సభ్యులు గెలువగా, ఆ తర్వాత బీజేపీ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు ఆ పార్టీలో చేరారు. టీడీపీకి ఒక కౌన్సిలర్ ఉండగా ఆమె కూడా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నారు. తాజాగా 8 మంది కౌన్సిలర్ల రాజీనామాతో కాంగ్రెస్ బలం 18కి చేరనుంది. దీంతో మొత్తం 33మంది కౌన్సిలర్లున్న వనపర్తి మునిసిపల్ పీఠాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.





వైభవంగా రాజరాజేశ్వరస్వామి రథోత్సవం

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు



శ్రీస్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వేములవాడ, మార్చి 20: వేములవాడ రాజరాజేశ్వరక్షేత్రంలో పార్వతీ రాజరాజేశ్వరస్వా మి వారల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రాజరాజేశ్వరస్వామివారి దివ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న శివకల్యాణోత్సవంలో భాగంగా నాలుగోరోజు శనివారం సాయంత్రం ప్రధాన ఘట్టమైన స్వామివారల రథోత్సవాన్ని అశేష భక్తజనం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథంపై దర్శనమిచ్చిన స్వామివారలను దర్శించుకున్నారు. రంగు రంగులపూలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన రథాలపై పార్వతీ రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంత పద్మనాభస్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు రథ ప్రతిష్ఠ, రథహోమం, రథబలి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల జయజయ ధ్వానాల మధ్య పట్టణ వీధుల మీదుగా రథోత్సవం నిర్వహించగా, స్థానిక మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. మేళతాళాలు, భజనలు, కోలాటాల నడుమ రథోత్సవం కన్నుల పండువగా సాగింది. రథోత్సవం సందర్భంగా స్థానిక యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్, ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



మొక్కులు చెల్లించుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఘనంగా యోగ నారసింహుడి ఏకాంతోత్సవం



స్వామివారల ఏకాంతోత్సవం నిర్వహిస్తున్న సిబ్బంది

ధర్మపురి, మార్చి 30: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారల ఏకాంతోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రాత్రి వేళలో అందంగా పూలతో అలంకరించిన స్వామి వారలకు ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను సేవలపై ఉంచి ఆలయం చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణలు చేయించారు. అర్ధరాత్రి వేళలో ఉత్సవ మూర్తులను ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకెళ్లారు. అనంతరం స్వామి వారలను పవళింపజేసి ఏకాంతోత్సవం నిర్వహించారు. యజ్ఞాచార్యులు కందాళై పురుషోత్తమాచార్యులు నేతృత్వంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి వేళలో వేంకటేశ్వర స్వామి వారల పుష్పయాగం కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, మార్చి 30: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో గల కేంద్రీయ విద్యాలయలో 2024-25లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పంకజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమై ఏప్రిల్ 15న ముగిస్తుందని తెలిపారు. 1-4-2024 నాటికి 6 నుంచి 8ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. కాగా బాలవాటికా- 1,2,3లో ప్రవేశాలకు 1 నుంచి ఏప్రిల్ 15 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. మార్చి 31 నాటికి 6 ఏళ్ల లోపు వారు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

గంజాయి పట్టివేత

హుజూరాబాద్, మార్చి 30: హుజూరాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద ఓ బాలుడి వద్ద గంజాయిని పట్టుకున్నట్లు టౌన్ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. పట్టణానికి చెందిన ఓ బాలుడి వద్ద గంజాయిని పట్టుకొని బంధువుల సమక్షంలో విచారించి పంచనామా చేశామన్నారు. మైనర్ బాలుడి నుంచి ఒక కిలో 72గ్రాముల గంజాయిని సీజ్ చేసి డీపీవో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ వద్ద బంధువుల సమక్షంలో హాజరు పరిచామని సీఐ రమేశ్ తెలిపారు.

రైతుల రాస్తారోకో

- వరదకాలువకు నీరు విడుదల చేయాలని డిమాండ్
- ఎమ్మెల్యే గేట్లు ఎత్తివేయించడంతో ఆందోళన విరమణ



రైతులను సముదాయిస్తున్న ఎస్సై

కథలాపూర్, మార్చి 30: వందలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని వెంటనే వరద కాలువ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని దుంపెట శివారులో వరద కాలువపై రాస్తారోకో నిర్వహించారు. మేడిపల్లి, కథలాపూర్, భీమారం మండలాలకు చెందిన సుమారు వంద మంది రైతులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ప్రస్తుతం వరి పంటలు చేతికొచ్చే దశలో ఉన్నందు వల్ల నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. ప్రజాప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు రైతులను కీలక సమయంలో ఆదుకోవాలని పేర్కొన్నారు. కథలాపూర్‌లోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అక్కడికి చేరుకుని జగ్గాసాగర్ వద్ద గేట్లు తెరిపించామని నీరు వస్తుందని చెప్పారు. అయినా నీరు వచ్చేదాకా ఇక్కడి నుంచి కదిలేది లేదని రైతులు భీష్మించుకుని కూర్చుండడంతో వేములవాడ - కోరుట్ల రహదారిపై బస్సులు, జీపులు, ద్విచక్ర వాహనాలు గంట సేపు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. జగ్గాసాగర్ వద్ద నీటిని విడుదల చేసిన విషయం ఎస్సై నవీన్ రైతులకు వివరించడంతో రైతాంగం ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతు నాయకులు పిడుగు ఆనం దరెడ్డి, తేలు రాజేందర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకిస్థాన్ బార్డర్‌లో ఆర్మీ జవాన్ మృతి



రామకృష్ణ(ఫైల్)

సైదాపూర్, మార్చి 30: సైదాపూర్ మండలం గొడిశాల గ్రామానికి చెందిన నెల్లి రామకృష్ణ(27) అనే ఆర్మీ జవాన్ పాకిస్థాన్ బార్డర్‌లో శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గొడిశాల గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి-స్వరూపల కుమారుడు రామకృష్ణకు మూడేళ్ల క్రితం ఆర్మీ జవాన్‌గా ఉద్యోగం వచ్చింది. కాగా జమ్ము కశ్మీర్‌లోని ఇండియా- పాకిస్థాన్ బార్డర్‌లో జేడీ(జనరల్ డ్యూటీ)గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం రామకృష్ణ మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. తమ కుమారుడు మృతి చెందడంతో తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. రామకృష్ణ ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని అక్కడి అధికారులు ఫోన్‌లో కుటుంబ సభ్యులకు చెప్పినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రామకృష్ణ మృతికి కారణాలు తెలియ రాలేదు. మృత దేహం గ్రామానికి చేరుకుంటే పూర్తి వివరాలు తెలిసే అవకాశముందని చెబుతున్నారు. కాగా ఆర్మీ జవాన్ నెల్లి రామకృష్ణ మృతికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాతృ భూమి రక్షణకు సైన్యంలో చేరిన రామకృష్ణ పాకిస్థాన్ బార్డర్‌లో మృతి చెందడం బాధాకరమని తెలిపారు. రామకృష్ణ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.

బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం రూ 30,64,396



ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహుడి హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

ధర్మపురి, మార్చి 30: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు శనివారం నిర్వహించగా రూ 30,64,396 ఆదాయం లభించింది. 14 రోజులకు సంబంధించిన హుండీలు తెరచి లెక్కింపు నిర్వహించగా ఈ ఆదాయం లభించింది. అలాగే 57 గ్రాముల మిశ్రమ బంగారం, 5 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి, 7 విదేశీ నోట్లు లభించాయి. కార్యక్రమంలో దేవాదాయ కరీంనగర్ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో ఘనంగా రుద్రయాగం

వేములవాడ, మార్చి 30: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం రుద్రయాగం ఘనంగా నిర్వహించారు. శివకల్యాణోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు తీర్థరాజ పూజ, శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలకు అర్చనలు, అభిషేకములు, పారాయణాలు నిర్వహించారు. అనంతరం ఏకాదశ రుద్ర కలశ స్థాపనము అనంతరం రుద్రయాగం నిర్వహించారు. తదుపరి శ్రీశివపురాణ ప్రవచనం, ఔపాసనం అనంతరం వీరశైవ జంగమ అర్చకులు బలిహరణము గావించారు. రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణమండపంలో శృంగార వసంతోత్సవం నిర్వహించారు. ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు



కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

ధర్మపురి, మార్చి 30: బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం వేళలో భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి అభిషేకం, కుంకుమార్చనలు, సర్ప దోష శాంతి పూజలు చేయించారు. సాయంత్రం వేళలో శేషప్ప కళావేదికపై జగిత్యాలకు చెందిన మేధిని కళాక్షేత్రం బృందంచే నిర్వహించబడిన కూచిపూడి నృత్య ప్రదర్శన పలువురు భక్తులను ఆకట్టుకుంది. అలాగే ధర్మపురికి చెందిన శివాని బృందంచే నిర్వహించబడిన కూచిపూడి నృత్య ప్రదర్శనలను భక్తులకు రాత్రి వరకు తిలకించారు.

●బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 31 న ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీ ఉగ్ర నారసింహ స్వామి పుష్పయాగం, రాత్రి 9 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవం ఉంటుంది. శేషప్ప కళావేదికపై సాయంత్రం 6-30 గంటల నుంచి 7-30 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన కులకర్ణి గంగాధర్ బృందంచే కూడిపూడి నృత్య ప్రదర్శనలు, గోదావరిఖనికి చెందని డాక్టర్ జ్యోతిరంగ బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయని ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

ట్యాంకర్ నీటితో వరి సాగు



ట్యాంకర్ నీటితో పొలానికి నీరు పడుతున్న రైతు

కొడిమ్యాల, మార్చి 30 : కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన తాండ్రాల మల్లయ్యకు చెందిన వరి పొలం ఎండి పోవటంతో మూడు రోజులుగా ట్యాంకర్‌తో నీటిని పడుతున్నాడు. మల్లయ్య తనకున్న ఎకరం 20 గుంటల భూమిలో వరి సాగు చేస్తున్నాడు. పొలానికి వ్యవసాయ బావి నీరు సరిపోకపోవడంతో 800 రూపాయలకు ఒక ట్యాంకర్ నీటిని కొనుగోలు చేసి పొలానికి పెడుతున్నట్లు తెలిపాడు. వ్యవసాయ బావుల్లోని నీరు సరిపోక చుట్టు పక్కల ఉన్న రైతుల పొలాలు కూడా కొంత మేరకు అక్కడక్కడా ఎండి పోతున్నట్లు మల్లయ్య తెలిపాడు.

నీటి ఎద్దడి నివారణకు అధికారుల చర్యలు

కథలాపూర్, మార్చి 30 : వేసవిలో నీటి ఎద్దడి సమస్య ముంచుకొస్తుందనే అంశంపై ఈనెల 28న 'పల్లెల్లో ప్రమాద ఘంటికలు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంకు అధికారులు స్పందించారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలిసి చేతి పంపులు, బావులు, వీధి బోర్ల పరిస్థితిని అంచనా వేశారు. రాబోవు మూడు మాసాల్లో నీటి ఇబ్బందులను ఎలా అధిగమించాలనే విషయాలను నమోదు చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎస్‌డీఎఫ్ పథకం కింద మంజూరైన బోరను అధికారులు వెంటనే గ్రామాల్లో వేసి నీటి ఎద్దడి తీర్చేలా చూడాలని ఆదేశించారు. నీటి సమస్య తలెత్తే గ్రామాల్లో రైతుల నుంచి బోర్లను అద్దెకు తీసుకోవాలని సూచించారు.

పంట సాగులో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

మల్లాపూర్, మార్చి, 30 : రైతులు సాగు చేస్తున్న పంటలపై ముందస్తూ జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడి వస్తుందని ఏఈవో సాయిప్రియ అన్నారు. మండలంలోని చిట్టాపూర్, రేగుంట గ్రామాల్లోని వరి, నువ్వు పంటలను ఆమె పరిశీలించారు. నువ్వు పంటకు ఆశించిన వేరుకుల్లు తెగుల్లను గుర్తించారు. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లేదా మంకొజెబ్ 3గ్రాములను లీటర్ నీటిలో కలిపి భూమి తడిచేంత వరకు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. వరి ఈనిక దశలో ఉన్న వాటికి మెడ విరుపు తెగులు చాలా ఉధృతంగా వ్యాపించినట్లు గుర్తించారు. తెగులు నివారణకు ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్, టెబుకోనజోల్ 80గ్రాములు లేదా పికోక్సిస్ట్రోబిన్, ట్రైసైక్లాజోల్ 400మిల్లీను లీటర్ నీటిలో కలిపి ఎకరం పొలానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈమె వెంట రైతులు జలంధర్, జితేందర్, గంగారెడ్డి, పాల్గొన్నారు.

గణిత పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, మార్చి 30 : ఫై చాంపస్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన లెవల్ 1 లెవల్ 2 విభాగంలో నిర్వహించిన ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ పోటీలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపారు. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగ చైతన్య ఇండియా లెవల్ 3వ ర్యాంకు సాధించినట్లు వెంకటేష్ తెలిపారు. 3వ ర్యాంకు సాధించిన విద్యార్థిని నాగ చైతన్యకు వారి తల్లిదండ్రులు బీమ నాతి వేణు-మానస సమక్షంలో ఫై చాంపస్ ఇండియా వారు అందించి ప్రోత్సాహక బహుమతి ఫాస్ట్ ట్రాక్ డిజిటల్ వాచ్, సర్టిఫికెట్ మెమోంటో అందించారు. విద్యార్థి చైతన్యను పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్‌లతో పాటు ఉపన్యాసకులు అభినందించారు.

నేటి నుంచి మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

గొల్లపల్లి, మార్చి 30 : గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ (పీడీ) గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గుండు మల్లన్న స్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలను వచ్చె నెల ఏప్రిల్ 1 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలను నిర్వహించేందుకు ఇప్పటికే ఆలయ కమీటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామస్థులు అందరి భాగస్వామ్యంతో ఉత్సవాలకు సన్నద్ధం చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాజా మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్, ఆలయ కమీటీ సభ్యులు కోరారు.

రైస్‌మిల్‌కు షోకాజ్ నోటీసులు జారీ

ఇబ్రహీంపట్నం, మార్చి 30: ధాన్యం గానుడగించి ఎఫ్‌సీఐకి సీఎంఆర్ అందించడంలో ఒప్పందాన్ని ఉల్లంఘించాడంటూ మండలంలోని తిమ్మాపూర్ శ్రీ వెంకటలక్ష్మీ నరసింహ రైస్‌మిల్ యాజమాన్యానికి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శనివారం షోకాజ్ నోటీసులు అందించారు. జనవరి 9న అడ్డదారిలో ధాన్యం కేటాయింపు అనే శీర్శికన ఆంధ్రజ్యోతి జిల్లాలో ప్రచురితం కాగ అధికారులు రైస్‌మిల్ పై సమగ్ర విచారణ చేపట్టారు. శనివారం కలెక్టర్ రైస్‌మిల్‌పై షోకాజ్ నోటీస్ జారీ చేయడం విశేషం. సదరు యజమాని, భాగస్వామియైన నేరెళ్ల దేవేందర్ నోటీస్ జారీ చేసిన 5 రోజుల్లోపు వివరణను అదించాలని వచ్చే నెల 4వ తేదిన సాక్ష్యధారలతో వ్యక్తిగతంగా హాజరు కావాలన్నారు.

ఘనంగా హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిస్టాపన

జగిత్యాల టౌన్, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గుండు హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి తదితరులు పాల్గొని హనుమాన్ విగ్ర హానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మడేలేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రశేఖర్ రావు, రాజేందర్, శేఖర్, రాజు, రాజేందర్ ఉన్నారు.

ఎస్సారెస్పీ కాలువను కప్పేసిన ముళ్ల పొదలు

●రోడ్ల పైకి వ్యాపించిన పిచ్చి మొక్కలు
●ప్రమాదభరితంగా మారిన దారులు
●ఆందోళనలో రైతాంగం - పట్టించుకోని అధికారులు

గొల్లపల్లి, మార్చి 30 : గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సారెస్పీ కాలువలను ముళ్ల పొదలు పూర్తిగా ముంచెత్తడమే కాకుండా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు పంట తోవల్లోకి విస్తరించి రైతులకు ప్రమాదభరితంగా మారినవి. ఏళ్ల తరబడి కాలువల్లో, కాలువల వెంట జంగిల్ కటింగ్‌లు, పూడికతీత పనులు చేపట్టక పోవడంతో పట్నం ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయి ఆడవి ప్రాంతాలను తలపిస్తున్నాయి. దీంతో రాత్రే కాదు, పగలు సైతం పంట పొలాల్లోకి వెళ్ల డానికి రైతులు ప్రాణాలరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. పంటల సాగు ఏమో గాని ఆయా పంట తోవల గూండా పోతే ప్రాణాలే పోయే ప్రమాదం పొంచి ఉందని రైతులు భయాందళన చెందుతున్నారు. అయినప్పటికి సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. గొల్లపల్లి మండలం బీబీరాజ్ పల్లె నుంచి మొదలయ్యే ఎస్సారెస్పీ డీ-64 కాలువ వెంట శ్రీరాముల పల్లె, గొల్లపల్లి, గోవింద పల్లె, చిల్వాకోడూర్, వెన్గుమట్ల, బొంకూర్, అబ్బాపూర్ వరకు, దీంతో పాటు ఎస్సారెస్పీ డీ-53 కాలువలు ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయి సాగు నీరు ఆయా కట్టు కింది పంట పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయి. గొల్లపల్లి నల్ల గుట్ట నుంచి సుమారు 6 కిలో మీటర్ల మేర ఎస్సారెస్పీ డీ-64 కాలువ వెంట ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ముందు తోవ కనిపించకుండా పోయింది. దీనిపై ఆయా గ్రామాల రైతులు సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు వాపోతున్నారు. ప్రతి ఏటా ఎస్సారెస్పీ కాలువల్లో మరమ్మతు పనులు చేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. మరోవైపు మట్టి రోడ్ల పై కేజీవీల్‌తో ట్రాక్టర్లు నడపడంతో రోడ్లన్నీ చెడిపోయి గుంతలమయమై అస్తవ్యస్తంగా తయారయ్యాయి. అధికారుల పర్యవేక్షణ లోపం రైతులకు శాపంగా పరిణమించింది. ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టి కాలువల వెంట ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ల పొదళ్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.



కాలువ పై దారి పొడవునా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

కాలువ వెంట ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలి

పోరెడ్డి బుచ్చిరెడ్డి, రైతు, గొల్లపల్లి.

ఎన్నో ఏళ్లుగా కాలవల్లో, కాలువ వెంట చెట్లను తొలగిస్తాలేరు. పట్నం ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి తోవలోకి వచ్చినవి, రాత్రి పూట కాదు గదా పగటి పూట చేన్ల వద్దకు రావాలంటే భయమేస్తుంది. కాలువ వెంట జంగలి పెరిగి ముందు ఎంవస్తుందో తెలీయని పరిస్థితి ఉంది. దీని పై అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకుంట లేరు. ఇప్పటికైన అధికారులు స్పందించి జంగలి కటింగ్ చేయాలి.

జంగల్ కటింగ్ పనుల బాధ్యత ఈజీఎస్‌దే

హరీష్, ఏఈఈ, ఎస్సారెస్పీ డీ-64

కాలువల్లో పూడికతీత పనులు, జంగల్ కటింగ్ పనుల బాధ్యత ఈజీఎస్‌దే. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కాలువల మరమ్మతు పనులు చేయాల్సి ఉంది. వాటిని నిర్వహించే బాధ్యత మాకు లేదు.

వైభవంగా ప్రారంభమైన మల్లన్నస్వామి జాతర

తులాభారంతో స్వామికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్, మార్చి 30 : మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయం బోనాల జాతర ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలోని ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం నిర్వాహకులు, పూజారి ఆసరి మహేష్‌యాదవ్ ఇబ్రహీంపట్నం మండలంలోని ఏర్దండి గంగకు తీసుకెళ్లారు. అక్కడ గంగాజలంతో విగ్రహాలకు జలాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరుపుతారు. అనంతరం తిరిగి ఉత్సవమూర్తులను డప్పు చప్పులతో గ్రామంలోని ఆలయంలో ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. రాత్రి స్వామి వారి కల్యాణాన్ని పురోహితుల వేదమంత్రోత్సవాలతో బజాబజంత్రిల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యసాగర్‌రావు, సరోజ దంపతులు పాల్గొని స్వామి వారికి బంగారం(బెల్లం)ను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామానికి చెందిన కార్యకర్త మొక్కుకు గాను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తన ఎత్తు బంగారం(బెల్లం) స్వామి వారికి చెల్లించి మొక్కులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ జీవర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోరెపు రవి, మాజీ ఉపసర్పంచ్ పోతుగంటి రాజేందర్, ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ మిట్టపల్లి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్లు కచ్చు శ్రీనివాస్, పిల్లి పెద్ద మల్లేష్‌యాదవ్, మేర్గు రమేష్‌గౌడ్, నాయకులు చెపూరి శ్రీనివాస్‌గౌడ్, దొతూల రమేష్, రఘుపతిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



మల్లన్న స్వామి బెల్లంను తీసుకొస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ఈద్గా వద్ద వసతులు కల్పించాలని వినతి

మెట్‌పల్లి, మార్చి, 30 : ముస్లిం అతి పెద్ద పండుగైన రంజాన్ సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గా వద్ద వసతులు కల్పించాలని మెట్‌పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ ఏ ఇస్లామియా ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష మున్సిప్ కమిషనర్‌ను కోరారు. శనివారం మెట్‌పల్లి పురపాలక కార్యాలయంలో కమిషనర్‌కు ముస్లిం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ముస్లింల అతి పెద్ద పండుగ రంరంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనలు చేయడానికి ఈద్గా వద్ద ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈద్గా, మసీద్, ఖబ్రస్థాన్‌ల చుట్టు ప్రాంతాల వద్ద పెరిగిన పిచ్చి చెట్లను తొలగి పరిసరాలను శుభ్రం చేయించాలని, వీధి దీపాలు, మంచి నీటి వసతితో పాటు మౌళిక వసతులు కల్పించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాజిద్, మహమ్మద్ యూసుఫ్, బాబుఖాన్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వార్షికోత్సవ హంగామా



నృత్యం చేస్తున్న చిన్నారులు

మల్యాల, మార్చి 30: మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల లాస్య ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జానపద, దేశభక్తి, సినిమా పాటల తదితర నృత్యాలు, నాటక ప్రదర్శనలతో విద్యార్థులు హంగామ చేశారు. కరస్పాండెంట్ సాయిరాం రాజు, హెచ్‌ఎం. సుష్మ పాల్గొన్నారు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోరుట్ల, మార్చి 30 : పట్టణ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలో నివాసం ఉంటున్న గూడుపాటి దుర్గాప్రసాద్ (48) దంపతులు ద్విచక్ర వాహనంపై కోరుట్ల నుంచి మెట్‌పల్లి వైపు వెళ్తుండగా సబ్‌స్టేషన్ వద్ద కారు ఢీకొట్టుకోవడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి దుర్గా ప్రసాద్ మృతి చెందాడు. మెరైగైన చిక్సిత నిమిత్తం దుర్గా ప్రసాద్ భార్యను కరీంనగర్‌కు తరలించినట్లు

నరసింహుడి సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి, మార్చి 30: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం సందర్శించారు. ఆలయం వద్ద వేదపండితులు, అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పక్షాన ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి ఆయనకు స్వామి శేష వస్త్రం కప్పి సన్మానించారు. ఆయన వెంట ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, పట్టణ అధ్యక్షులు తిరుపతి, శ్రీనివాస్, సుముఖ్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సన్మానం

మెట్‌పల్లి, మార్చి, 30 : ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మెట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ సన్మానించారు. శనివారం మండలంలోని వేంపేట గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేనల్లుడు పెండ్లి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన ఆది శ్రీనివాస్ పట్టణంలోని సాయి శ్రీనివాస ఆసపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ఆసపత్రి యజమాని డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ శాలువలతో సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకుడైన శ్రీనివాస్ ఆసపత్రిని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. నాయకులు అవుట్ల లక్ష్మణ్, అబ్దుల్ ఆఫీస్, కంబ సురేష్, రాజు పాల్గొన్నారు.

'ఒడ్డెర సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయండి'

గొల్లపల్లి, మార్చి 30 : ఒడ్డెరలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఒడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి తిరుపతి ఆధ్వర్యంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్‌కు శని వారం వినతి పత్రం సమర్పించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెరలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. దశాబ్దాలుగా ఒడ్డెరల సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వాలు విస్మరించాయని, తమ పట్ల సవతి ప్రేమను కనబరుస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఒడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మంత్రులు, ప్రతి నియోజక వర్గ ఎమ్మెల్యేకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌లో భాగంగా లక్ష్మన్ కుమార్‌కు న్యా యమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర కార్యదర్శి తిరుపతి తెలిపారు. దీనికి లక్ష్మన్ కుమార్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మాగేని మహేష్, ఉపాధ్యక్షులు దండ్ల లక్ష్మన్, కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి గంగాధర్, శివరాత్రి శరత్ పాల్గొన్నారు.

విధుల్లో ఉండే ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

జగిత్యాల, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి పలు జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఓటర్ ఫెసిటిలేటేషన్ కేంద్రాల ఏర్పాటుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాంబాబు, దివాకరలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాలరూరల్, మార్చి 30 : రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి, అర్బన్ మండలంలోని అంబారిపేట గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రాంభించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 134ప్యాక్స్, డీసీఎంఎస్ ద్వారా282, మెప్మా ద్వారా 1 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వేసవి దృష్టిలో ఉంచుకొని రైతులు, నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. జిల్లా గ్రామీ ణాభివృద్ధిశాక అధికారి సంపత్, జిల్లా పౌరసరాపరాల అధికారి వెంకటేశ్వర్‌రావు, సివిల్ సప్లయ్ అధికారి హథీరాం, ఆర్‌డీవో మధుసూధన్, తహసీల్దార్ రాంమోహన్, జిల్లా ఐకేపీ ఏపీడి చరణ్‌దాస్, సివిల్ సప్లయ్ అధికారి వరప్రసాద్ పాల్గొన్నారు.

పెగడపల్లి: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించి కొనుగోలు చేసేందుకు మీమీ గ్రామాలలోనే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, పెగడపల్లి ఏపీఎం సమతలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని నంచర్ల సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీవో సత్యనారాయణ, బతికెపల్లిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం సమతలు ప్రారంబించారు. కార్యక్రమాలలో సంఘం సీఈవో రౌతు మధూకర్, సీనియర్ ఇన్స్పెక్టర్ అశోక్, సెర్ప్ సీసీలు స్వామి, శశికుమార్, వివోఏలు నాగలక్ష్మి, సుమలత, జ్యోతి, వివో అధ్యక్షురాలు సంధ్య, రైతులు పాల్గొన్నారు.

మల్యాల: సెర్ప్ ఆధ్వర్యంలో మండలంలోని రామన్నపేటలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రంను అడిషనల్ కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సంపత్‌రావు, డీఎస్‌వో వెంకట్రావ్, డీఎం హథీరావు, అడిషనల్ డీఆర్డీవో చరణ్, డీపీఎం విజయభారతి, తహసీల్దార్ మునీందర్, ఏపీఎం జీసీ రాజయ్య, ఆర్ఐ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సంక్షిప్త సమాచారం

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ముగ్గు వీరయ్య ఇటీవల మృతి చెందడంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పరామర్శించారు. వీరయ్య మృతి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈయన వెంటా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడు పీసు రాజేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

వెల్గటూర్: మండలం లోని చెగ్యాం, తాళ్లకొత్తపేట గ్రామాలలో శనివారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి శ్రీప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, కుమార్, రాంకుమార్, నవీన్, నారాయణ, చంద్రయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

కొడిమ్యాల : మడలంలోని రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రైవేటు వైద్యుడు మొర్రి లింగమూర్తి తెలుగు వెలుగు సాహితి వేదిక అనె స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైనట్లు లింగమూర్తి తెలిపారు. జాతీయ పురస్కారాన్ని ఏప్రిల్ 14న హైదరాబాదులోని త్యాగరాయగాన సభలో అందుకోనున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

●మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామంలో శనివారం డబ్బుతిమ్మయ్యపల్లికి చెందిన కమలాకరన్న యువసేన ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మెడికేర్ ఆసుప త్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులను అందించారు. ఎంపీటీసీ జగన్‌మొహన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు ముత్యంరెడ్డి, ఉన్నారు.

●కాంగ్రెస్ పార్టీ నిజామాబాదు ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసం లో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు డబ్బు లక్ష్మారెడ్డి, చంద్రమొహన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, లచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, రవి, గంగయ్య తదితరులు ఉన్నారు.

కోరుట్ల: పట్టణంలోని బాలికల పాఠశాల అవరణలో శనివారం సంస్కృతి సేవ సమితి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ పానీయాలను పంపిణీ చేశారు. ఎండవేడి ఎక్కువ ఉండడంతో పది పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులకు ఓఆర్ఎస్ పానీయాలను అందించారు. సంస్కృతి సేవ సమితి సభ్యులు శ్రీపతి విశ్వ, సాయితేజ, ఎండి అమేర్, జిల్లా మనీరాజు, శ్రీపతి హర్షిత్, రవి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్‌ను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. వివిధ ప్రవైట్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మాపూర్, వేముల కుర్తి గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో నాయకుల ఇంట్లో తేనేటి విందు స్వీకరించారు. పలువురు నాయకులు పూలమాలలు, శాలువతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట మనోజ్ యాదవ్, పెంట లింబాద్రి, మో హన్‌రెడ్డి పాల్గొన్నారు.

●మంత్రి పోన్నం ప్రభాకర్‌ను శనివార మండల గౌడ సంఘం నాయకులు కలిసి పూలమాలలు, శాలువతో సత్కారించారు. గౌడ కులస్తులు ఎదు ర్కోంటున్న సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్న వించినట్లు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షులు నేరేళ్ల సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : సీనియర్ న్యాయవాది హను మంతరావు సేవలు మరవలేనివని మెట్‌పల్లి బార్ అసో సియేషన్ అధ్యక్షుడుగా పుప్పాల లింబాద్రి కొనియాడారు. శనివారం మెట్‌పల్లి కోర్టు ఆవరణంలో న్యాయ వాదుల సంఘం సభ్యులతో ఆయన హనుమంతరావు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతపం తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సం ఘం ఉపాధ్యక్షుడు అల్లాల రాంబాబు, ప్రధానకార్యదర్శి తునికి వేణుగోపాల్, న్యాయవాదులు వెంకటస్వామి, ఓజ్జల శ్రీనివాస్, అశోక్, జగన్, భూషణ్, రాజు, నర్సయ్య, రాజారెడ్డి, మహేష్, సత్యం, రాజశేఖర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో త్రయోనిక భక్తోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం ఘనంగా పురోహితులు జరిపారు. శనివారం ఆలయంలోని స్వామి వారికి అభిషేకాలు, గతాస్థాపిత దేవతార్చన, నిత్యహోమము, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పురోహితుల మంత్రత్సోవాల మధ్య బాజబజింత్రిల మధ్య వైభవంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహకులు జరిపించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం ఎర్పాటు చేస్తున్న కోనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకధికారి రఘువరన్ కోరారు. శనివారం మండలంలోని యామపూర్, ఫకీర్‌కొండపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఆయన ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఎపీఎం శంకర్, ఎంపివో కృపకార్, సీసీ సహేందర్ పాల్గొన్నారు.

వెల్గటూర్: మండలం లోని కిషన్‌రావుపేటలో శనివారం అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేని పేర్కొన్నారు. అంటరాని తనం అమానుషమన్నారు. దళితులను దేవాలయాలకు అనుమతిస్తున్నారా? హోటళ్లలో రెండు గ్లాసుల పద్దతి ఎక్కడైనా ఉన్నదా? అంటరానివారుగా చూస్తున్నారా అని ఆరా తీశారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.